నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

వరంగల్ హనుమకొండ

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023

WARANGAL HANUMAKONDA

పేజీలు : 16
PAGES

# ఆ పాలనలో కాళరాత్రులే

- నాటి చీకటి రోజులు మళ్లీ రావద్దు
- కరెంటు లేని ఎవుసం చేయలేం
- రైతులను ఆగంజెయ్యాలని చూస్తున్నరు
- భూములను కాజేయాలని పన్నాగం పన్నుతున్నరు
- 'హస్తం' పార్టీపై రైతులు, ప్రజల మండిపాటు
- బీఆర్ఎస్ పాలనే బాగుందంటూ కితాబు
- కంటికిరెప్పలా కాపాడుకునే కేసీఆర్‌కే మద్దతు అంటూ స్పష్టం

- మధ్య పేజీలో

## కాంగ్రెస్‌ను నమ్మితే నిండా మునుగుడే





బాలసముద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్

## 28న ఓరుగల్లుకు సీఎం కేసీఆర్

- లక్ష మందితో భారీ బహిరంగ సభ
- కేఎంసీ మైదానంలో విస్తృత ఏర్పాట్లు
- చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- గులాబీ గూటికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోరబోయిన సాంబయ్య

6



హసన్‌పర్తి : ఓటు వేయాలని మహిళలను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

## అభివృద్ధి చేసే నాయకుడికి పట్టం కట్టాలి

- బీఆర్ఎస్ పాలనలో అర్హులందరికీ సంక్షేమ ఫలాలు
- డబ్బులు పెట్టి టికెట్ కొన్న వ్యక్తి ప్రజలకు సేవ చేస్తడా..
- మీ బిడ్డగా ఆశీర్వదించండి
- వర్ధన్నపేట అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్

- 14లో



సంగెం : గుంటూరుపల్లిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

## కాంగ్రెస్ కుట్రలు పటాపంచలు

- రైతుబంధుకు ఈసీ లైన్ క్లియర్
- ఫలించిన బీఆర్ఎస్ ప్రభుత్వ కృషి
- మోసపూరిత వాగ్దానాల కాంగ్రెస్‌ను చిత్తుగా ఓడించాలి
- ఎన్నికల ప్రచారంలో పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

16



నెక్కొండలో జరిగిన మంత్రి హరీశ్‌రావు రోడ్డు షోకు తండోపతండాలుగా తరలివచ్చిన ప్రజలు

నెక్కొండ రోడ్డు షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు, పక్కన నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

# రిస్క్‌వద్దు.. కారుకు గుద్దు..

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదు..

- ఆ పార్టీ నాయకుల కొట్లాట కుర్చీ కోసమే..
- ఢిల్లీకి ఊడిగం చేయడమే వారి పని
- తెలంగాణ కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్..
- ప్రజలే మాకు బాస్‌లు
- పేదల అభివృద్ధి, సంక్షేమమే సీఎం కేసీఆర్ ఆశయం
- మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఆశీర్వదించాలి
- నెక్కొండ రోడ్డు షోలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- దారిపొడవునా పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికిన ప్రజలు

16

'రిస్క్ వద్దు.. కారుకు ఓటు గుద్దు' అంటూ మంత్రి హరీశ్‌రావు పిలుపునివ్వడం ప్రజలను ఆకట్టుకున్నది. కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంటు ఉండదని ఆయన తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డితో కలిసి నెక్కొండలో హరీశ్‌రావు శనివారం రోడ్ షో నిర్వహించగా భారీ స్పందన వచ్చింది. అశేషంగా తరలివచ్చిన ప్రజలు దారిపొడవునా వారిపై పూల వర్షం కురిపిస్తూ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీశ్ మాట్లాడుతూ.. హస్తం పార్టీ కొట్లాట అంతా కుర్చీ కోసమే అని, ప్రజల బాగోగుల గురించి ఏనాడు ఆలోచించిన దాఖలాలు లేవని విమర్శించారు. ఢిల్లీకి ఊడిగం చేయడమే వారి పని అని ఎద్దేవా చేశారు. తెలంగాణ సాధన కోసమే పుట్టిన పార్టీ బీఆర్ఎస్ అని, ప్రజలే మాకు బాస్‌లు అని పేర్కొన్నారు. పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తూ వారు ఆర్థికంగా ఎదిగేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలు మరోసారి కారు గుర్తుకే ఓటు వేసి పెద్ది సుదర్శన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాడు అర్ధరాత్రి వచ్చే దొంగ కరెంటు కోసం రైతులు బావుల కాడికి కావలి పోయిన రోజులను మరిచిపోవద్దన్నారు. మూడు గంటల కరెంటు చాలన్న కాంగ్రెస్‌ను తరిమికొట్టి, 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్న బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా నిలువాలని మంత్రి కోరారు.

*- నర్సంపేట/నెక్కొండ, నవంబర్ 25*

## తూర్పున గులాబీ జెండా ఎగురేస్తాం

- బీఆర్ఎస్ నేతలందరం సమష్టిగా పని చేసి విజయం సాధిస్తాం
- అసత్య ప్రచారాలను నమ్మొద్దు
- సీఎం కేసీఆర్ నాయకత్వంలో గొప్పగా అభివృద్ధి
- 28న కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి
- శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్.. పాల్గొన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ, మేయర్

3



మాట్లాడుతున్న బండా ప్రకాశ్, చిత్రంలో బస్వరాజు సారయ్య, ఎంపీ దయాకర్, మేయర్ గుండు సుధారాణి